వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 158 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-

## బీసీ ల పట్ల మీ మోసాలు

# ఇక సాగవు



-బి శ్రీనివాస్ గౌడ్ మోకు దెబ్బ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు -కె ఏ నరసింహులు కరీంనగర్ జోన్ కన్వీనర్.

-కడార్ల నరసయ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్- ఆడేపు లక్ష్మీనారాయణ మంచిర్యాల జిల్లా కన్వీనర్



బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర కన్వీనర్

ప్రజా స్వేచ్ఛ రంగారెడ్డి జిల్లా

బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, మాజీ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్లలో 55 సంవత్సరాలు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు బీ సీ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ వచ్చినారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారు దేశంలోని బీ సీ కులాల వారికి రిజర్వేషన్లు అందాలనీ గత రెండు మూడు సంవత్సరాలుగా బీ సీ ల కుల గణన సర్వే చేయాలని చట్ట సభల్లో బీ సీ ల కు రిజర్వేషన్ లు దక్కాలని రెగ్యులర్ గా ప్రస్తావిస్తూ వస్తున్నారు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఓ బీ సీ ప్రధాన మంత్రినని చెప్పుకుంటూ నరేంద్ర మోడీ గారు దేశంలోని ఓ బీ సీ లను రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా ఎదగకుండా రిజర్వేషన్ ఫలాలు అందకుండా గత 17 సంవత్సరాలుగా బిజెపి పార్టీ ప్రధాన మంత్రులు అగ్ర నాయకులు అణచి వేస్తూ వస్తున్నారు. బీ సీ కులాల వారు ఇక ఈ అణచివేతలను భరించే పరిస్థితిలో లేరు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో చైతన్యవంతులైనారు.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీ సీ ఉద్యమంలో పాల్గొంటున్నారు.ఈ ఉద్యమం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించినాది ఇంకా బీ జే పీ అగ్ర నాయకుల మోసాలు సహించే పరిస్థితిలో లేరు. కాబట్టి ఈ నెల 25 వ తేదీ నుండి జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్ట సభల్లో బీ సీ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించుటకః బీ సీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని తరిగొప్పుల మహెందర్ గారు కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన సర్వే చేపడుతుంటే ! బీసీ కులాల వారిలో చీలిక తెస్తున్నారంటూ దుష్ప్రచారం చేయటానికి నరేంద్ర మోడీ గారు పూనుకోవడం బీసీల పట్ల తన వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. అగ్రకులాల వారికి ఈడబ్ల్యూఎస్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ పేరిట అగ్రకులాల వారు అడగకుండానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను వాళ్ళు ఉన్నది 7 శాతం జనాభాకు 10% రిజర్వేషన్ అమలు చేయడం ఇదే ప్రత్యక్షంగా బీ సీ కులాల వారిని అనగ దొరక్కడంలో ప్రధాన ఉద్దేశం. గత సంవత్సరం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అని అగ మేఘాల మీద పార్లమెంటును సమావేశపరిచి అగ్రకులాల మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం బిజెపి పార్టీ అగ్రకులాల వారికి చేస్తున్న ఊడిగం ప్రత్యక్షంగా కనిపిస్తున్నాది. రాహుల్ గాంధీ గారు అంటున్నట్లుగా బిజెపి ప్రభుత్వం అదాని అంబానీలకి మాత్రమే సేవ చేస్తున్నారని అంటున్నారు కానీ దేశంలోని మొత్తం అగ్రవర్ణాల వారికి ఈ బిజెపి పార్టీ పట్టుదలతో సేవ చేస్తున్నారు గత ఏడాది 2023లో జరిగిన శాసనసభల ఎన్నికల సందర్భంలో నవంబర్ 30వ తేదీన ఓటింగ్ జరగవలసి ఉండగా అక్టోబర్ 27వ తేదీన సూర్యపేటలో బిజెపిని గెలిపిస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని అమిత్ షా గారు ఒక మోసపు ప్రకటన చేసినారు. అది కేవలం 30 రోజుల వ్యవధి మాత్రమే ఉండగా ప్రకటించారు ఆ ప్రకటన అనుసరించి 119 నియోజకవర్గాల్లో ఏ ఒక్క స్థానంలోనూ బీసీల చైతన్యానికి ప్రచార రథం ఏర్పాటు చేయకుండా బీసీ కులాల వారికి సమాచారం అందకుండా కరపత్రాలు లేవు కళాకారులు లేరు వాల్ పోస్టర్లు లేవు డోర్ పోస్టర్లు లేవు బీ సీ జెండాలు లేవు ఈ విధంగా ఏ ప్రచార సామాగ్రి ఉపయోగించకుండా ప్రచారం చేయకుండా బీసీ కులాల వారు బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించలేదు అని ఒక మోసపు దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు వాదిస్తున్నారు ఈ మోసాన్ని ఆ బిజెపి చోటామోటా నాయకులు గ్రహించకున్నారు ఐనప్పటికైనా 2018 ఎన్నికలలో కేవలం ఒకే ఒక బీజేపీ పార్టీ ఎమ్మెల్యేగా రాజాసింగ్ గారు గెలవగా మొన్నటి 2023 ఎన్నికలలో బీసీ ఉద్యమ ప్రభావం గల ఆదిలాబాద్ పూర్వ జిల్లా నుండి నలుగురు బిజెపి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచినారు అది ఆ దుష్ప్రచారాన్ని నమ్మి బీసీ ఉద్యమం పటిష్టంగా గల అదిలాబాద్ జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు గెలుపు సాధ్యమైంది తదుపరి జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ బీజేపీ మోసపు ప్రచారాన్ని కొంతవరకు నమ్మి ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు గెలవడానికి బిజెపి చేసిన బీసీ ముఖ్యమంత్రి ప్రకటన ఉపయోగపడ్డాది ఇప్పుడు నరేంద్ర మోడీ గారు బేషరతుగా అగ్రకులాల వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించుటకు పగడ్బందీగా మోసపు ప్రచారం చేస్తూ రిజర్వేషన్ను అగ్రకులాల మహిళలకు 33% రిజర్వేషన్ను అమలు చేయపూనుకున్నారు మీరు బిజెపి పార్టీ తరఫున ఇలాగే ప్రవర్తిస్తే 2028 లో జరిగే శాసనసభ ఎన్నికలలో మీ పార్టీ తరఫున నాయకులు గాని కార్యకర్తలు గాని జెండా పట్టుకుని తిరగడానికి కూడా బీసి కులాల జనం సహించే పరిస్థితి ఉండదని హెచ్చరిస్తున్నాము. ఒక మంచి సలహా ! బిసి కులాల సమాజ చరిత్రలో నరేంద్ర మోడీ గారు చారిత్రకమైన నిర్ణయం తీసుకొని చట్టసభల్లో బీసీలకు 50 రిజర్వేషన్లు మరియు 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో సబ్ కోటాగా 33 లో ఏభై శాతం రిజర్వేషన్లు కల్పించటకు ప్రయత్నించాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బిసి కులాల సంఘాల నుండి మేమందరము కోరుతున్నాము. బిజెపి పార్టీ అగ్ర నాయకులకు ఈ అవకాశం చివరిగా ఇస్తున్నామని ఇకముందు ఏ ఎన్నికలు వచ్చినా మీ పార్టీకి గడ్డు పరిస్థితి ఉంటుందని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నర్సింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు కో కన్వీనర్ లు కడార్ల నరసయ్య గారు మూల భాస్కర్ గౌడ్ గారు, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు మోకుదెబ్బ మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్ గారు జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ గారు పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గారు జన్నారం మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి గారు నాయీ బ్రహ్మన సంఘం అధ్యక్షుడు కస్తూలాపురి నాగేందర్ గారు రజక సంఘం జన్నారం మండల అధ్యక్షుడు ముక్కెర మల్లేష్ గారు జన్నారం మండల పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడు ఎంబడి సత్తన్న గారు తదితరులు పాల్గొన్నారు

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 159 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## మూసీ పునరుజ్జీవం నుంచి
# వెనక్కి తగ్గం

- ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం
- నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి
- చెరువులను కాపాడితేనే భవితరాలకు మేలు
- ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,
మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ -మిగతా 3 లో



## ఇది మీ ప్రభుత్వం.

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన
- డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,
ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను -మిగతా 3 లో




## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

హైదరాబాద్,
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి -మిగతా 3 లో

## అదానీతో అనుబంధం
# దేశానికే అవమానం

- అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు
- భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు
- అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం
- మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి
- తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు?
- తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి
- తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు
- అందులో మీ భడే భాయ్ వాటాఎంత ?
- మీ అదానీ భాయ్ వాటా ఎంత?
- మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,
అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు -మిగతా 3 లో



## అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

-సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి
-ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ
లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో -మిగతా 3 లో



## పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి

- పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది
- లంచాలకు మరిగితే అంతే సంగతులు
- ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
- పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్

హైదరాబాద్,
పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస -మిగతా 3 లో



## డిసెంబర్ 9 నుంచి శాసనసభ సమావేశాలు

పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్,
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని -మిగతా 3 లో

## గౌతమ్ ఆదానికి
# అరెస్ట్ వారెంట్

లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు

- మరో వివాదంలో ఆదానీ గ్రూపు
- ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు
- భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు



న్యూయార్క్,
ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ -మిగతా 3 లో

# పంచాయతీ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ !

**పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రభుతం సుముఖం!!**



హైదరాబాద్,
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ సర్పంచ్ లకు గుడ్ న్యూస్ చెప్పనున్నారు. త్వరలోనే పంచాయతీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ పంచాయతీలకు సంబంధించి 750 కోట్ల రూపాయల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన 1,200 కోట్లకు పైగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇటీవల కాలంలో బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్ లు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ధర్నాలు చేసిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను దశల వారీగా క్లియర్ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమయింది. నిధులతో జరిగిన పనులపై ఆరా తీసే పనిలో సరకార్ పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ లో ఉన్న బిల్లుల వివరాలను ఇవ్వాలని కోరింది. పంచాయతీల వారీగా పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎప్పుడు పూర్తయ్యాయి? వంటి వివరాలను అందించాలని పంచాయతీరాజ్ శాఖ కలెక్టర్లను కోరింది. అయితే ఇప్పటి వరకూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో చేపట్టిన పనుల్లో 588 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ప్రాధమికంగా తేలింది. పంచాయతీ బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్ లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ ప్రభుత్వం ఈ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలను బలంగా పంపేందుకు ఈ బిల్లులను క్లియర్ చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదే జరిగితే సర్పంచ్ లు అందరూ హ్యాపీగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం అయింది. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగపడుతుందని భావిస్తుంది.

# వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల




హైదరాబాద్,
తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఈ మేరకు తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీకి గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే మూడు సార్లు వివిధ కారణాలతో గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడింది. మరోవైపు గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటి వరకు స్పదించని రేవంత్ సర్కార్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటుంది. గత డీఎస్సీలో కూడా ప్రభుత్వం ఇలాంటి వైఖరే అనుసరించింది. డీఎస్సీ పరీక్షలను నెల రోజుల పాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు నిరసనలు చేపట్టినా.. కనీసం పట్టించుకోకుండా మొండి వైఖరితో పరీక్షలు నిర్వహించింది. కనీసం గ్రూప్ 2 పోస్టుల పెంపు విషయంలో అయినా సర్కార్ కరుణిస్తుందేమోనని నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ తీరు ఇందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

# మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?

**-పలు దేశాల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతలు**




న్యూఢిల్లీ,
పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో యుద్ధ మేఘాలు బలంగా కమ్ముకున్నాయి. ఇప్పటికే /ఉక్రయిన్ %-% రష్యా, ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్నది. రెండు వైపులా ప్రాణ, ఆస్తి నష్టం విపరీతంగా జరిగింది. అయినా ఆయా దేశాలు వెనక్కి తగ్గడం లేదు. ఏ క్షణాన ఏ బాంబు వచ్చి తమపై పడుతుందోనని ఆయా దేశాల్లో సామాన్యులు భిక్కు భిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల కష్టాలు మాములుగా లేవు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఇలా మరణాల రేటు విపరీతంగా ఉంది. యుద్ధోన్మాదం కారణంగా ఆయా దేశాల్లో ఆహార నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఇక అగ్రదేశాలు కూడా ఇరువర్గాల పక్షాన నిలబడ్డాయి. రష్యాలి- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై ఇప్పటికే ఏడాది దాటింది. చిన్న దేశమైన ఉక్రెయిన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా అమెరికా అందించిన మిస్సైళ్లను రష్యా పై ప్రయోగించింది. దీంతో రష్యాకు కలుక్కుమంది. వెంటనే తమ అణు విధానాన్ని మార్చుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో అప్రమత్తమైన అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా గనుక రంగంలోకి దిగితే ఇక నాటో దేశాల దళాలు కూడా ఈ యుద్ధంలో పాల్గొనే అవకాశం ఉంది. రష్యాకు గట్టి బుద్ధి చెప్పాలని అమెరికా కూడా భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇక హమాస్, ఇరాన్, ఇజ్రాయెల్ ల మధ్య ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్ లో విధ్వంసం కొనసాగుతున్నది. ఇప్పటికే హమాస్ నేతలను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ ఇక ఇరాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని భావిస్తున్నది. ఇజ్రాయెల్ దళాల దూకుడుకు ఇరాన్ అడ్డుకట్ట వేయలేకపోతున్నదనే వార్తలు బయటకు వస్తున్నాయి. ఏ క్షణమైన ఈ యుద్ధం మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడమే దీనికి కారణంగా కనిపిస్తున్నది.మరోవైపు ప్రపంచంలోని పలు దేశాల్లో పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. ఇక ఇండియా విషయానికి వస్తే శత్రువు చుట్టు పక్కలా పాగా వేసేందుకు ప్రణాళిక లు వేస్తున్నాడు. ఇప్పటికే పలు మార్లు కవ్వింపు చర్యలకు దిగాడు. అటు పాకిస్థాన్‌తో కలిసి కుట్రలు చేస్తున్నట్టు సమాచారమందుతున్నది. అటు తైవాన్ పై దురాక్రమణకు సిద్ధమవుతున్నట్లుగా నే చైనా దళాలు పలు చర్యలు చేపట్టారు. మిలటరీ ఆపరేషన్లు, వైమానిక కవాతులు ఇటీవల నిర్వహించారు. భారత్ చుట్టూ ఉన్న సముద్ర జలాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలపై తమ అధిపత్యం కొనసాగాలని చైనా పాలకులు భావిస్తున్నారు.అందుకే సరిహద్దు వెంట కొన్ని కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో భారత్. కు ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త వాతావరణం ఎటు దారి తీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

హైదరాబాద్,
మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## టెట్‌కు 2.75 లక్షల దరఖాస్తులు


**-దరఖాస్తుల సవరణకు నేడే ఆఖరు**




హైదరాబాద్
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు సంబంధించి దరఖాస్తు స్వీకరణ గడువు బుధవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు టెట్ కన్వీనర్ రమేష్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్మెన్ ఈవి నరసింహారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 94,335 మంది, పేపర్-2కు 1,81,438 మంది కలిపి మొత్తం 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి దరఖాస్తుల సవరణకు శుక్రవారం వరకు గడువున్నదని తెలిపారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే 7032901383/9000756178 నెంబర్లను సంప్రదించాలి.

## ముమ్మరంగా సమగ్ర కుటుంబ సర్వే

**- ములుగు, జనగాం జిల్లాల్లో వంద శాతం పూర్తి**



హైదరాబాద్
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. జనగాం, ములుగు జిల్లాల్లో గురువారం నాటికి వంద శాతం సర్వే పూర్తయింది. నల్లగొండ జిల్లా 99.7 శాతం పూర్తిచేసుకుని వంద శాతం లక్షానికి చేరువలో ఉంది. కామారెడ్డి, మంచిర్యాల, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, పెద్దపల్లి, కొమరంభీం ఆసీఫాబాద్, నారాయణ్ పేట్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే పూర్తయింది. హన్మకొండ (75.7 శాతం), మెడ్చెల్ మల్కాజ్‌గిరి (71.2 శాతం) మినహా మిగతా జిల్లాల్లో 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో మాత్రం కొంత మందకొడిగా సాగుతోంది. గురువారం నాటికి ఇక్కడ0.60 శాతం సర్వే పూర్తయింది.

# మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్‌ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి తరువాయి)

పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గౌతమ్ ఆదానికి అరెస్ట్ వారెంట్

(మొదటి తరువాయి)

అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

# డిసెంబర్ 9 నుంచి శాసనసభ సమావేశాలు

(మొదటి తరువాయి)



చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# ఇది మీ ప్రభుత్వం.

(మొదటి తరువాయి)

తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITI లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.ం

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి తరువాయి)

కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాడని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

(మొదటి తరువాయి)

చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి

(మొదటి తరువాయి)


కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.

## సంపాదకీయం

# మణిపూర్‌పై ఇంకా మీన'మోషా'లేనా?

మణిపూర్‌కు అదనపు సిఆర్‌పిఎఫ్ బలగాలను పంపించడం, అయిదు జిల్లాల్లోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఎఎఫ్ఎస్‌పిఎ) అమల్లో పెట్టడం, ఇంటర్నెట్‌ను నిషేధించడం, ఆందోళనకారులు ఎమ్ఎల్ఎల ఇళ్లను ధ్వంసం చేయడం జాతీయ విషాదం! ఏడాదిన్నరగా అక్కడ అంతర్యుద్ధం వంటి పరిస్థితులు కొనసాగుతూ ఉండడం దేశ పాలకుల వైఫల్యాన్నే చాటుతున్నది. బాధిత ప్రజల మనోభావాలను గౌరవించడం, సంయమనంతో కూడిన చర్చల ద్వారా సమస్యను న్యాయమైన పద్ధతిలో పరిష్కరించడం బీజేపీకి బొత్తిగా గిట్టదు. మైదాన ప్రాంతమైన ఇంఫాల్ లోయలో నివసిస్తున్న మెజారిటీ మెయితీలను కూడా ఎస్టీలుగా గుర్తిస్తూ కేంద్రానికి సిఫార్సులు పంపాలని గత సంవత్సరం ఏప్రిల్ 20న మణిపూర్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. మురళీధరన్ జారీ చేసిన ఉత్తర్వులు గిరిజన తెగ అయిన కుకీలలో తీవ్ర అభద్రతా భావం సృష్టించి వారిని ఆందోళన మార్గం పట్టించింది. హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా అఖిల మణిపూర్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్రమంతటా నిరసనకు ఇచ్చిన పిలుపు విజయవంతమైంది. ఆ తర్వాత గత ఏడాది మే 3న మెయితీ మూకలు పోలీసుల సహకారంతో కుకీ మహిళలను వివస్త్రలను చేసి హత్యాచారానికి గురి చేశారు, వారి మగవారినీ హతమార్చారు. దానితో ఉభయ వర్గాల మధ్య ఘర్షణలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయి. అలా కొనసాగిన హింస వల్ల 250 మందికి పైగా మరణించారు. 60,000 మందికి మించి నిర్వాసితులై పునరావాస శిబిరాల్లో దుర్భరమైన బతుకులు ఈడుస్తున్నారు. రెండు వైపులా గల ఆందోళనకారులు పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలను పెద్ద సంఖ్యలో ఎత్తుకుపోయారు. ఇది కూడా హింస నిరవధికంగా కొనసాగడానికి దారి తీస్తున్నది. కొద్ది కాలం నివురు గప్పినట్టున్న మణిపూర్ ఇటీవల తిరిగి వేడెక్కడం మొదలు పెట్టింది. ఈ మధ్యనే పదిమంది కుకీలను మిలిటెంట్లుగా భావించి జిరిబమ్ జిల్లాలోని సిఆర్‌పిఎఫ్ దళాలు కాల్చి చంపారు. దానితో కుకీ తెగవారు కోపోద్రిక్తులయ్యారు. వారు మిలిటెంట్లు కాదని, తమ వాలంటీర్లు అని కుకీలు వాదిస్తున్నారు. ఆ తర్వాత ముగ్గురు మెయితీ మహిళల, వారి ముగ్గురి బాలల అపహరణ, హత్య జరిగిపోయాయి. పర్యవసానంగా 2000 మందికి పైగా అదనపు సిఆర్‌పిఎఫ్ దళాలను మణిపూర్‌కి పంపించి, అపరిమిత అధికారాలను సాయుధ దళాలకు కట్టబెడుతున్న ఎఎఫ్ఎస్‌పిఎ ను తిరిగి విధించారు. 2021 జనాభా లెక్కల ప్రకారం మణిపూర్ జనాభాలో 53 నుంచి 60శాతం మంది మెయితీలు, 20 శాతం మంది నాగాలు, 16 శాతం మంది కుకీలు ఉన్నారు. మణిపూర్ భూభాగంలో 89 శాతం కొండ ప్రాంతం ఉంది. ఇది గిరిజన తెగలైన నాగాలు, కుకీలు, తదితరులు నివసిస్తున్న ప్రదేశం. మెజారిటీ మెయితీలు నివసిస్తున్న ఇంఫాల్ లోయ ఉన్నది 11శాతమే. కాని ఆ రాష్ట్ర అభివృద్ధి నిధుల్లో 80 శాతం ఈ లోయకే చెందుతున్నాయి. మిగిలిన 20 శాతం మాత్రమే గిరి ప్రాంతాల్లో ఖర్చవుతున్నది. ఆ విధంగా మెయితీలు పాలకుల ఆదరాభిమానాలకు పాత్రులు అవుతున్నారు. కొండల్లోని తెగలు పాలకుల ఆదరానికి దూరంగా బతుకుతున్న దృశ్యం కనిపిస్తున్నది. 60 మంది సభ్యులున్న శాసనసభలో మెయితీలకు చెందిన మైదాన ప్రాంతం (ఇంఫాల్ లోయ) నుంచి 40 మంది ప్రాతినిధ్యం వహిస్తుండగా, గిరిజన వర్గాల నుంచి ప్రతినిధులు 20 మంది మాత్రమే. మెయితీలు అనుభవిస్తున్న అప్రతిహత ఆధిపత్యం గురించి ఇంతకు మించి వివరించనక్కరలేదు. పైపెచ్చు మెయితీలు హిందువులు. నాగాలు, కుకీలు క్రైస్తవులు. 2022లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 32 మంది బలంతో బీజేపీ అధికారంలోకి వచ్చింది. వాస్తవానికి మణిపూర్‌లో పూర్వం నుంచి ఉంటున్నవారు మెయితీలు, నాగాలే. బ్రిటిష్ పాలనలో వచ్చి చేరిన కుకీ తెగవారు కొండల్లో చిన్న చిన్న గ్రామాలు ఏర్పాటు చేసుకొని బతకడం ప్రారంభించారు. ఆ దశలో నాగాలకు, కుకీలకు ఘర్షణలు జరిగాయి. కాని ఇప్పుడు కుకీల ఆందోళనకు నాగాలు మద్దతు ఇస్తున్నారు. నిధుల్లో, అధికారంలో గుత్తాధిపత్యం వహిస్తున్న మెయితీలకు ఎస్టీ గుర్తింపు లభిస్తే తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, మజ్జిగ పలచబడి మరింత అన్యాయానికి గురి అవుతామనే అవగాహనతో, చైతన్యంతో కుకీల మాదిరిగానే నాగాలు కూడా భయపడుతున్నారు. సమష్టి ఆందోళనకు సహకరిస్తున్నారు. తాత్కాలిక దృష్టితో చూసినప్పుడు కుకీలను తీవ్రంగా ద్వేషిస్తూ వారిని తక్కువ చూపు చూస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఈ సంక్షోభ విస్తరణకు తక్షణ బాధ్యుడని బోధపడుతున్నది. కుకీలు బయటి నుంచి వచ్చారని, గంజాయి సాగు చేస్తారని... ఇలా పలు రకాల ద్వేష భాషను ముఖ్యమంత్రి వారిపై ప్రయోగించారు. వాస్తవానికి మణిపూర్‌లోని అన్ని వర్గాలు గంజాయి సాగు చేస్తాయని, కానీ కుకీలను మాత్రమే వేలెత్తిచూపడం అలవాటుగా మారిందని అభిప్రాయం ఉన్నది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ 19మంది బీజేపీ శాసనసభ్యులు ప్రధాని మోదీకి ఇటీవలనే లేఖ రాశారు. అయినా కేంద్రంలో చలనం లేదు. ఇప్పుడు తాజా కల్లోల పరిస్థితుల నేపథ్యంలో బీరేన్ సింగ్ ప్రభుత్వానికి రెండు భాగస్వామ్య పక్షాలు మద్దతు ఉపసంహరించుకున్నాయి. 1948%-%49లో మణిపూర్ భారతదేశంలో విలీనం కాకముందు తాము ఎస్టీలమని ఆ హోదాను తమకు తిరిగి ఇవ్వాలని మెయితీలు వాదిస్తున్నారు. మణిపూర్ విలీనం తర్వాత తమకు ఆదివాసీ హోదా కొనసాగించక పోడానికి కారణం తాము మైదాన ప్రాంతీయులుగా సకల సౌకర్యాలు కలిగి ఉన్నందువల్లనే అనే వాస్తవాన్ని పూర్తిగా తెలిసి కూడా వారు ఎస్టీ హోదాను ఆశించడం తగనిది. గత మే 3వ తేదీ నాటికి అంటే కల్లోలం మొదలై ఏడాది ముగిసినప్పటికీ ఘర్షణల్లో 221 మంది మరణించగా ఈ సంఖ్య ఇప్పుడు 250కి మించినట్టు రూఢి అవుతున్నది. అన్నింటికీ మించి ఇంతగా భిన్న వర్గాల ప్రజల మధ్య ఘర్షణలు, మారణకాండ జరుగుతూ, అమాయకులు నిర్వాసితులు అవుతుంటే దేశ ప్రధానమంత్రి ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోడం, పార్లమెంటులో దీని గురించి వివరంగా మాట్లాడకపోడం బాధితులకు పుండు మీద కారం చల్లినట్టు ఉంది. తమకు ప్రత్యేక పాలన వ్యవస్థను, శాసనసభను ఏర్పాటు చేయాలని కుకీలు కోరుతున్నారు.

# కాలుష్య రాజధాని



దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్య రాజధానిగా కూడా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీతో పాటు, జాతీయ రాజధాని ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్-ఎన్.సి.ఆర్) అంతా వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర రీతిలో పెరుగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎ.క్యు.ఐ) వరుసగా మూడు రోజుల పాటు 500 మార్కును దాటడం ప్రమాద తీవ్రతకు నిదర్శనం. నిపుణులు ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా దీనిని అభివర్ణిస్తున్నారు. కొద్ది రోజుల నుండే దేశ రాజధానిలో విద్యాసంస్థలు మూతపడ్డాయి. జెఎన్‌యు ఆన్‌లైన్ బాట పట్టింది. అనేక ప్రైవేటు సంస్థలు ఇప్పటికే వర్క్ ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తుండగా, తాజాగా ఢిల్లీ ప్రభుత్వం సైతం 50 శాతం ఉద్యోగులను ఇంటి నుండే పని చేయాలని ఆదేశించింది. బుధవారం ఉదయం తొమ్మిది గంటల లోపే ఢిల్లీ ప్రభుత్వం ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. పెద్ద సంఖ్యలో ప్రజానీకం రోగాల బారిన పడటం, రోడ్లన్నీ పొగతో నిండి ఊపిరాడని పరిస్థితి నెలకొనడంతో అత్యవసర పనులుంటేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇళ్ల దగ్గర కూడా కిటికీలు మూసి ఉంచాలని, నాణ్యమైన ఎయిర్ ప్యూరిఫయర్లు వాడుకోవాలని సూచించింది. వీటన్నింటిని పాటించడం ఎందరికి సాధ్యమవుతుందన్న సంగతి అటుంచితే పరిస్థితి తీవ్రతకు నిదర్శనాలుగా భావించవచ్చు. ఈ స్థాయి విపత్తును కూడా రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తుండటం, ఆప్ సర్కారుకు సహాయ నిరాకరణ చేస్తుండటం మోడీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. వర్షాలు కురిస్తే కాలుష్యం అదుపులోకి వచ్చే అవకాశం ఉండటంతో మేఘ మథనానికి అనుమతి ఇవ్వాలని ఆప్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం! రెండు సంవత్సరాల క్రితం ఇటువంటి పరిస్థితే నెలకొన్నప్పుడు వాయు కాలుష్యాన్ని రాజకీయ పోరుగా మార్చవద్దని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం బాధాకరం.

వాయు కాలుష్యంతో ఢిల్లీ ప్రజానీకం రెండు దశాబ్దాలకు పైగా పోరాటం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా అనేకసార్లు జోక్యం చేసుకుంది. అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో పంజాబ్, హర్యానాతో పాటు ఢిల్లీ పరిసరాల్లో ఉన్న అనేక రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబట్టే సంఘటనలు గత రెండు సంవత్సరాల్లో కొంత మేర తగ్గిన్నట్లు చెబుతున్నారు. అయినా కాలుష్యం తగ్గకపోగా, మరింతగా పెరుగుతోంది. దీంతో ఇతర కారణాలనూ అధికార యంత్రాంగం అన్వేషిస్తోంది. ఉదాహరణకు ఈ నెల 12వ తేది ఒక్కరోజే ఢిల్లీ నగరంలో 50 వేలకు పైగా పెళ్లిళ్లు జరిగినట్లు, ఆ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చినట్లు అధికారులు గుర్తించారు. వ్యక్తిగత వాహనాల వినియోగం సాధ్యమైనంత మేర తగ్గించాలని, ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా పెంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు కాలేదు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సి.ఎస్.ఇ) అక్టోబర్‌లో చేసిన అధ్యయనం ప్రకారం ఢిల్లీ స్థానిక వాయు కాలుష్యంలో రవాణా రంగ వాటా సగానికి పైగా ఉందని తేలింది. 2021లో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతంలో కాలుష్యానికి పరిశ్రమలు, భవన నిర్మాణ రంగం కూడా ప్రధాన కారణాలే! 30 శాతం ఢిల్లీ నగరంలో నగర పాలక సంస్థ సేవలు అందకపోవడంతో స్థానిక ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ తగలబెడుతున్నారు.

ఈ పరిస్థితులే ఢిల్లీని కాలుష్య రాజధానిగా మారుస్తున్నాయి. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రెండు సంవత్సరాల క్రితం రూపొందించిన నివేదికలో కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరించింది. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులు రాలేదు. సమిష్టి చర్యల ద్వారానే కాలుష్య నియంత్రణ సాధ్యమవుతుందన్న అంశాన్ని కేంద్రం గుర్తించాలి. ఢిల్లీ ప్రభుత్వం తీసుకునే చర్యలకు అవసరమైన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందచేయాలి. ఎక్కడికక్కడ ప్రజలను చైతన్యవంతం చేయాలి. ఇప్పుడు కూడా ఈ దిశలో కదలకపోతే, భవిష్యత్తులో చేయడానికి ఏమీ మిగలని పరిస్థితి ఏర్పడుతుంది.

# ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో పెరుగుతోన్నఅనాసక్తత




న దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 - 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాఢీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 - 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 - 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్టాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137- 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126-146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి-మరాఠి-రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 - 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ-జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150-167 సీట్లు, ఎంవీఏ 107- 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42-47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25-0 సీట్లు, ఇతరులకు 1-4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42-48 సీట్లు, ఇండియా కూటమికి 16-23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్టాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35-38 సీట్లు, ఇతరలు 3-5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ-జేవీసీ సర్వే, ఎన్డీఏ 40-44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30-40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

# చలి కాలం.. జర భద్రం..!!

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి
- పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు

ప్రజా స్వేచ్ఛ

చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

### తేమ శాతం

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

### దగ్గు, ఆయాసం

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### నీరు వేడిచేసి తాగాలి

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు.

– డాక్టర్ గోపీకృష్ణ రాయిడి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, యశోద ఆస్పత్రి

# గుడ్ న్యూస్..త్వరలో పంచాయతీలకు పెండింగ్ బిల్లులు..!!

- ఇప్పటికే రూ.750 కోట్లు క్లియర్ చేసిన ప్రభుత్వం గత సర్కారు హయాంలో రూ.1,200 కోట్లకుపైగా పెండింగ్
- బిల్లుల కోసం మాజీ సర్పంచుల ఒత్తిడి
- దశల వారీగా క్లియర్ చేసేలా ప్రణాళిక
- గ్రామాల్లో జరిగిన పనులపై ఆరా

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో సమగ్ర వివరాలు ఇవ్వాలని గతంలోనే పంచాయతీ రాజ్ శాఖ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీల వారీగా పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి, ఎప్పుడు పూర్తయ్యాయి వంటి వివరాలు ఇవ్వాలని ఆదేశించింది. ఇప్పటి వరకు గ్రామాల్లో చేపట్టిన పనుల్లో దాదాపు రూ.588 కోట్లు బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తేలింది. వీటిని దశల వారీగా క్లియర్ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వివిధ పనులకు సంబంధించిన దాదాపు రూ.750 కోట్ల వరకు బిల్లులు చెల్లించారు. రాష్ట్రంలో 12,769 గ్రామాల్లో వీధిలైట్ల నిర్వహణ, మురుగు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కాలువల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, మనఊరు– మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ, పారిశుధ్యం తదితర కార్యక్రమాలు చేపట్టారు. వీటికి సంబంధించి కొన్ని బిల్లులు పెండింగ్ ఉండడంతో మాజీ సర్పంచులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటికి సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు రూ.1,200 కోట్లకు పైగా పెండింగ్ ఉండగా.. దాదాపు రూ.750 కోట్ల వరకు కాంగ్రెస్ సర్కారు క్లియర్ చేసిందని అధికారులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు సర్పంచులు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోర్టుకు కూడా వెళ్లారు. అయితే, పంచాయతీ రాజ్శాఖ ఇప్పటికే గ్రామాల్లో మొత్తం పెండింగ్ బిల్లులు వివరాలు సేకరించినట్లు తెలిసింది. వాటిని దశలవారీగా క్లియర్ చేసేలా ప్రణాళికలు రూపొందించింది.

### రూ.4,181 కోట్లు దారి మళ్లించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

పదేండ్లలో స్థానిక సంస్థలకు గత ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.10,170 కోట్లు కేటాయించింది. కానీ, అందులో రూ.5,988 కోట్లను మాత్రమే విడుదల చేయగా.. ఇందులో రూ. 4,181 కోట్లు దారి మళ్లించినట్లు సమాచారం. 42 శాతం నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా గత బీఆర్ఎస్ సర్కారు తన సొంత అవసరాలకు వాడుకున్నదని పలువురు మాజీ సర్పంచులు ఆరోపిస్తున్నారు.

# జడ్పీటీసీ నుంచి సర్పంచుల వరకు అన్ని గెలవాల్సిందే

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 21 ప్రజా స్వేచ్ఛ

జెడ్పీటీసీ నుంచి సర్పంచుల వరకు అన్ని గెలవాల్సిందేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు అభియాన్ సమీక్షా సమావేశం కేశంపేట్ మండల అధ్యక్షులు రఘురామ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన అందె బాబయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ లో మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగా సభ్యత్వ నమోదు జరగాలన్నారు. అందులో భాగంగానే ప్రతి పోలింగ్



బూత్ లలో ఇద్దరు క్రియాశీల సభ్యులు కావాలని అన్నారు. నాయకులు, కార్యకర్తల సభ్యత్వ నమోదు వివరాలతోనే పార్టీ పదవులు గాని, స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చే విషయాన్ని కార్యకర్తలు గ్రహించాలని కోరారు. అత్యధికంగా సభ్యత్వాలు చేసిన వారికి విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సత్కరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోటే శ్రీనివాస్, కరెడ్ల నరేందర్ రెడ్డి, కుమ్మరి మహేష్, ఐలయ్య, పాలాది శ్రీనివాస్, విఠల్ గౌడ్, నర్సింహా, కల్వకొలు తిరుపతి, కుమార్ గుప్త, గోపాల్ రెడ్డి, మల్లేష్, నర్సింగ్, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్ జి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ దేవాలయానికి భారీ విరాళం

- రూ.3.69 లక్షల విరాళం ప్రకటించిన బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 21 ప్రజా స్వేచ్ఛ

షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు యాదవ కాలనీలో గల బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి భారత రాష్ట్ర సమితి షాద్ నగర్ పట్టణ యువనేత నందారం అశోక్ యాదవ్ భారీ విరాళం ప్రకటించారు. గురువారం యాదవ కాలనీ పెద్దలు నడికుడ రఘునాథ్ యాదవ్, అశోక్ యాదవ్, సంతోష్ యాదవ్, రవికుమార్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్ తదితరుల సమక్షంలో రూ.3.69 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు నందారం అశోక్ యాదవ్ ను అభినందించారు. ఆధ్యాత్మిక చింతనలో నిత్యం సేవలు అందిస్తూ, ఆలయాల నిర్మాణాలను ఒక యజ్ఞంలా భావించి సేవలు అందిస్తున్న అశోక్ యాదవ్ ది గొప్ప మనసును పలువురు కొనియాడారు.


### కౌన్సిలర్ జూపల్లి కౌసల్య, శంకర్ కూతురు వివాహానికి హాజరైన మాజీ చౌలపల్లి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 21 ప్రజా స్వేచ్ఛ

షాద్ నగర్ పట్టణంలో ఏవీ కన్వెన్షన్ హాల్లో షాద్ నగర్ మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ జూపల్లి కౌసల్య, శంకర్ దంపతుల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా(కేపీ), లక్కాకుల రమేష్ కుమార్, అగ్గనూర్ బస్వం, కృష్ణారెడ్డి మురళీమోహన్, సురేష్ రెడ్డి, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డి గూడ అశోక్, చంద్రశేఖర్, సరికొండ రమేష్, నవీన్, శేఖర్, సురేష్ గౌడ్, పిఏ శ్రీధర్ గౌడ్, మార్గం రాజేష్ తదితరులు ఉన్నారు.

# బెల్ట్ షాపులను నివారించాలి..



కొందుర్గు, నవంబర్21 ప్రజా స్వేచ్ఛ

కొందుర్గు గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వైన్స్ షాపుల ఓనర్లు వారి ఆదాయం కోసం బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంతోమంది యువకులు మద్యానికి బానిసలుగా మారి అనేక దుశ్చర్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారు. బెల్టు షాపుల విషయాలపై ప్రభుత్వాలు ఎప్పుడు చర్యలు తీసుకుంటుందని ప్రజలందరూ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మద్యం షాపులే ఉండొద్దని ప్రజలంతా ఆలోచిస్తున్న తరుణంలో బెల్ట్ షాపులకు మధ్యాన్ని విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. కేవలం కొందుర్గు మండల పరిధిలో 60 కి పైగా షాపులు ఉన్నాయి. వాటి వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయి. కనుక తక్షణమే బెల్టు షాపులకు మద్యం సరఫరాను ఆపేయాల్సిందిగా వైన్స్ యాజమాన్యాన్ని, అధికారులను గ్రామ ప్రజలు యువజన సంఘం నాయకులు కోరుతున్నారు.ల

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ

ప్రజా స్వేచ్ఛ కేసముద్రం, నవంబర్ 21,

గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కేసముద్రం మండలంలో 2024 –25 సంవత్సరమునకుగాను అన్ని గ్రామ మరియు సొసైటీ పరిధిలో గల 36 చెరువులకు గాను 6,66,900 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల ఎంపీడీవో ఉదయశ్రీ,ఇన్చార్జి తాసిల్దార్ ఎర్రయ్య,ఎంపీ ఓ వరప్రసాద్,ఏవో వెంకన్న మరియు జిల్లా మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ దామెర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రాజు, అశోక్,ఫీల్డ్ అసిస్టెంట్ వేణు,సంఘం నాయకులు లింగాల పిచ్చయ్య, అశోక్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠ ఉత్సవం





అంబర్ పేట,21 నవంబర్ ప్రజా స్వేచ్ఛ దేవస్థానం సేవ సమితి ఆధ్వర్యంలో బొడ్రాయి (నాభి శిల) పునఃప్రతిష్ఠ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంభుల ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠ చేపడుతూ భక్తుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేవస్థానం సేవా సమితి భక్తుల మద్దతు మరింతగా పొందుతుందని నిర్వాహకులు తెలిపారు.ల

## భాగ్యనగరంలో లోక్ మంథన్-2024 ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 21 ప్రజా స్వేచ్ఛ
భారత సంస్కృతి వైభవాన్ని ప్రతిపాదించే ప్రధాన మేధో మహాసభ లోక్ మంథన్-2024 ఈసారి హైదరాబాద్‌లో భాగ్యనగర పేరుతో నవంబర్ 24 వరకు జరుగుతోంది. ఈ కార్యక్రమం ఆదరణీయమైన మేధావుల వేదికగా నిలుస్తోంది. నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మహాసభను ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్, తమిళిసై సౌందరరాజన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు పాల్గొననున్నారు. ఈ నాలుగు రోజుల సమావేశాల్లో భారతీయ సంప్రదాయాలు, ప్రాచీన జీవన విధానాలు, గ్లోబల్ అంశాలపై చర్చలు జరుగుతాయి. ప్రత్యేకంగా 1500 కళాకారులు ప్రదర్శనలతో, 100 మంది ప్రసిద్ధ వక్తలు ప్రసంగాలతో సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. 12 దేశాల ప్రతినిధులు ఈ వేదికలో పాల్గొంటున్నారు. అనుబంధ కార్యక్రమాల్లో సంప్రదాయ కళలు, హస్తకళలు, ప్రాంతీయ వంటకాలు, కవి సమ్మేళనాలు, చర్చలు నిర్వహించబడతాయి. వీటితో పాటు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆదివాసీ సంస్కృతి ప్రదర్శనలు కూడా విశేషంగా ఆకట్టుకుంటున్నాయి ఈ కార్యక్రమం భారతీయ సంస్కృతి యొక్క సమగ్రతను చాటిచెప్పే వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. శిల్పకళా వేదిక ఈ ఘనతకు వేదికైంది.

## డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న చెరువు

### చెరువును చెత్త కుప్పగా మార్చిన వైనం



ప్రజా స్వేచ్ఛ ఆందోల్,నవంబర్ 22
ఆందోల్ మండలం లోని కన్సంపల్లి గ్రామంలోని చెరువు డంపింగ్ యార్డ్ ను తల్పిస్తుంది అనడం లో అతిశయోక్తి లేదు.గ్రామంలో డంప్ యార్డ్ లేనట్టుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామం లో సేకరించిన చెత్తను గ్రామ శివారు లోని చెరువులో డంపు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చెరువులో ఎన్నో రకాల శుక్మ జీవులు ఉంటాయి అన్ని వివరించ వలసిన పంచాయితీ కార్యదర్శి ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు అంటున్నారు.చెరువులో వేసిన చట్టను రీసైకిలింగ్ చేయాల్సింది పోయి కాళచుతున్నారని,ఇలా చెత్త కాల్చుడం వల్ల గాలి కాలుష్యం అవుతుందని, గ్రామంలో సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం..



చెన్నారావుపేట,నవంబర్ 21 ప్రజా స్వేచ్ఛ
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు జెండా ఎగరవేసి సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెలకలపల్లి పెద్ద వీరస్వామి,కార్యదర్శి ఈర్ల పెద్ద రమేష్, ఉపాధ్యక్షులు ఈర్ల చిన్న రమేష్, పెద్దమనిషి చిరబోయిన బిక్షపతి, సారుకొల్లా పెద్దమనిషి నిమ్మనబోయిన రమేష్ మరియు మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు, అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నిమ్మల సురేష్,గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను,నిమ్మల అశోక్,మారబోయిన శంకరయ్య,దుడ్డ చంద్రం,పిట్టల లక్ష్మయ్య,బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య,చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డ గణేష్,దుడ్డ నవీన్,బుంగపట్ల వెంకట్,సూరబోయిన దయాకర్,బత్తెపు శేఖర్,మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్,దుడ్డ ఆంజనేయులు,చెవ్వ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జేఎంఎల్బిసి సమావేశంలో రుణాల

# మంజూరులో సమన్వయంపై దృష్టి






ఆమనగల్లు 21, నవంబర్ ప్రజా స్వేచ్ఛ

ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (జేఎంఎల్బిసి) సమావేశం ఎంపీడీవో కుసుమ మాధురి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రుణ మంజూరులో మండల అభివృద్ధి కార్యాలయంతో బ్యాంకుల సమన్వయాన్ని మెరుగుపరచడం. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల తదితర పథకాల కింద లబ్ధిదారులకు రుణాల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం పట్ల సమావేశంలో చర్చించారు. MPDO కుసుమ మాధురి వివరిస్తూ, "లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా యూనిట్లను ఏర్పాటు చేయాలి. వాటి వ్యవస్థాపనపై పూర్తి విచారణ జరిగిన తర్వాతే utilisation certificate (UC ) జారీ చేయబడుతుంది," అని తెలిపారు. బ్యాంకర్లు, అధికారులు లబ్ధిదారుల ఎంపికలో కచ్చితత్వం పాటించాలని, అలాగే పథకాల లక్ష్యాలను చేరుకోవడంలో సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశం ద్వారా మండల అభివృద్ధికి బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా ఉపయోగించడం సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యం

-ఆర్టీసీ ఎదుగుదలకు డ్రైవర్ కండక్టర్ లే కీలకం

- నల్గొండ రీజినల్ మేనేజర్ రాజశేఖర్



నల్గొండ ప్రతినిధి,నవంబర్21 ప్రజా స్వేచ్ఛ
ఉద్యోగుల సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని,ఆర్టీసీ అభివృద్ధికి డ్రైవర్లు,కండక్టర్లు కీలకమని ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం.రాజశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ రిజియన్ ట్రైనింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన రీజినల్ స్థాయి ప్రగతి చక్ర అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించడం వల్ల అధిక ఆదాయం పొందటం సాధ్యమవుతుందని అన్నారు.నల్గొండ రీజన్ పరిధిలోని ఏడు డిపోలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు,కండక్టర్లు, టిమ్ము డ్రైవర్లు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు,మెకానిక్ లు, ఆర్టీషన్స్,హెల్పర్ లకు శాలువాలు, నగదు పురస్కారాలతో సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ బస్ స్టేషన్ గా ఎంపికైన దేవరకొండ బస్టాండ్ డిపో మేనేజర్ ను ఆయన ఈ సందర్భంగా సన్మానించారు. ఉద్యోగులు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తేవడానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. ప్రగతి చక్ర అవార్డులు పొందిన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో ఇతర ఉద్యోగులు కూడా అవార్డులు పొందే విధంగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ప్రగతి చక్ర అవార్డులకు నల్గొండ రీజియన్ పరిధిలో ఎంపిక కావడం సంతోషంగా ఉందని మున్ముందు ఎక్కువమంది అవార్డులు పొందేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ యం లు మాధవి,శివశంకర్, నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్, దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు, మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, కోదాడ డిపో మేనేజర్ శ్రీ హర్ష, సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, యాదగిరి గుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్,ఇతర ఉన్నతాధికారులు ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నేతకానిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి




చెన్నూర్, నవంబర్ 21. ప్రజా స్వేచ్ఛ
నేతకాని మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఈనెల 23 శనివారం రోజున"నేతకానిల ఆత్మ గౌరవ సభ"విజయవంతం చేయాలని స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేతకాని యువజన రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి యువరాజు మాట్లాడుతూ.. ఈ సభకు ముఖ్య అతిథులుగా నేతకాని మాహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ రావడం జరుగుతుంది, ఈ యొక్క సభను విజయవంతం చేయాల్సిందిగా నేతకాని సమాజాన్ని కోరడం జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన నేతకానిల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత నేతకానిలపైన ఉందని ప్రతి నేతకాని ఈ యొక్క సమావేశానికి తరలి రావాలని పేరుపేరునా కోరడం జరుగుతోంది, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సునార్కరి రాంబాబు, నస్పూర్ మండల అధ్యక్షులు దుర్గం శివరాం, జిల్లా నాయకులు దుర్గం లింగయ్య,దుర్గం లక్ష్మ, విద్యార్థి యువజన రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్, చాపిడి విగ్నేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజినెస్

# మళ్లీ బంగారం ధగధగలు..

## ఒక్కరోజే రూ.1400 వృద్ధి..!



రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరగడంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా మారిందని ఎల్కేపీ సెక్యూరిటీస్ కమొడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్, వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది తెలిపారు. అంతర్జాతీయంగా గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్స్ ధర 19.80 డాలర్లు పుంజుకుని 2695.40 డాలర్లకు చేరుకున్నది. అలాగే ఔన్స్ వెండి ధర సైతం 31.53 డాలర్లు పలికింది. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఒక్కరోజే తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.1400 పెరిగి రూ.79,300లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర ఫ్లాట్‌గా రూ.93 వేల వద్ద కొనసాగింది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర 77,900 వద్ద ముగిసింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1400 వృద్ధితో రూ.78,900 వద్ద కొనసాగితే, బుధవారం రూ.77,500 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ ధర రూ.568 పెరిగి రూ.76,602లకు చేరుకున్నది.

## అదానీ గ్రూపుకు షాక్..

**-ఆ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కాంట్రాక్టు రద్దు చేసిన కెన్యా**



అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో యూఎస్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపిన నేపథ్యంలో కెన్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. అదానీ గ్రూపుకు కేటాయించిన కాంట్రాక్టులు రద్దు చేసుకున్నది. సౌర విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం కోసం భారత్ లోని వివిధ రాష్ట్రాల అధికారులకు ముడుపులిచ్చారన్న ఆరోపణలపై యూఎస్ న్యూయార్క్ కోర్టులో కేసు దాఖలైన సంగతి తెలిసిందే. అదానీ గ్రూపుతో చేసుకున్న జోమో కెన్యట్టా అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధితోపాటు విద్యుత్ సరఫరా లైన్ల కాంట్రాక్టు రద్దు చేస్తున్నామని కెన్యా అధ్యక్షుడు విలియం రూటో తెలిపారు.పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) కింద విద్యుత్ సరఫరా లైన్ల నిర్మాణానికి 736 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం అదానీ గ్రూప్, కెన్యా ప్రభుత్వం చేసుకున్నాయి. ఈ ఒప్పందం 30 ఏండ్ల పాటు అమల్లో ఉంటుంది. కానీ, తాజా పరిణామాల నేపథ్యంలో సదరు ఒప్పందానికి కెన్యా సర్కార్ గుడ్ బై చెప్పేసింది. ఇక జొమో కెన్యట్టా అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి కోసం అదానీ గ్రూపునకు కాంట్రాక్టు అప్పగించొద్దంటూ స్థానికులు నిరసనలు తెలిపారు. దీంతో తాత్కాలికంగా ప్రాజెక్టు నిలిపేసిన కెన్యా సర్కార్.. తాజాగా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు నిర్ణయించింది. మిత్ర దేశాల దర్యాప్తు సంస్థల నుంచి వచ్చిన సమాచారం మేరకు నిర్ణయం తీసుకున్నామని విలియం రూటో తెలిపారు.

## టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు..



ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు.ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు ముందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి.

## స్పోర్ట్స్

## ఆస్ట్రేలియా సిరీస్ పై గంభీర్ భవితవ్యాన్ని నిర్ణయించనుంది



హెడ్ కోచ్ గా నియమితులైన నాటి నుంచి గౌతమ్ గంభీర్ మారిపోయాడు. జట్టు ఆటగాళ్లతో కలిసిపోవడం మొదలుపెట్టాడు. అయితే ఫలితాలు మిశ్రమంగా వచ్చాయి. ఇప్పుడు త్వరలో జరగబోయే ఆస్ట్రేలియా సిరీస్ పై ఉత్కంఠ ఏర్పడింది. ఆటగాళ్లు మాత్రమే కాకుండా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యాన్ని కూడా నిర్ణయించనుంది. ఇటీవల న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్లో భారత్ 0-3 తేడాతో ఓటమిపాలైంది. దీంతో గౌతమ్ గంభీర్ పై తీవ్ర ఒత్తిడి నెలకొంది.. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా గడ్డపై జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టు గనుక గెలిస్తే గౌతమ్ గంభీర్ పై ఉన్న అపప్రద తొలగిపోతుంది. న్యూజిలాండ్ జట్టుతో జరిగిన సీరియస్ లో భారత ఆటగాళ్లు స్పిన్ ట్రాక్ లపై తేలిపోవడం గౌతమ్ గంభీర్ ను ఇబ్బందికి గురిచేసింది. పదేపదే శిక్షణ ఇచ్చినప్పటికీ ఆటగాళ్లు అలా ఔట్ కావడం గౌతమ్ గంభీర్ ను మాత్రమే కాదు సగటు భారతీయ క్రికెట్ అభిమానిని కూడా ఆవేదనకు గురి చేసింది. ఆస్ట్రేలియా మైదానాలు పేస్ తో పాటు స్పిన్ ట్రాక్ లుగా ఉంటాయి. అలాంటప్పుడు ఈ మైదానాలపై భారత ఆటగాళ్లు ఎలా నిలదొక్కుకుంటారనేది ఆసక్తి కరం.. ఈ సమస్యను అధిగమించడానికి గౌతమ్ గంభీర్ ఎలాంటి పరిష్కార మార్గాన్ని చూపించబోతాడో సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి టెస్ట్ కు రోహిత్ దూరమయ్యాడు. అడిలైడ్ టెస్ట్ ద్వారా అతడు జట్టులో చేరుతాడు. అయితే న్యూజిలాండ్ సిరీస్ లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. విరాట్ పూర్తిగా నిరాశపరచాడు. వీరిద్దరూ 35o వయసులో ఉన్నారు కాబట్టి తదుపరి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేది అనుమానమే. అలాంటప్పుడు ఈ సిరీస్లో వారు సత్తా చాటాల్సి ఉంది. మరి వీరి విషయంలో గౌతమ్ గంభీర్ ఎలాంటి ప్రణాళిక రూపొందించాడనేది తెలియాల్సి ఉంది. వీరిద్దరూ ఆడితేనే జట్టుకు కొండంత బలం.. మరోవైపు జట్టులో యువ ఆటగాళ్లకు గౌతమ్ గంభీర్ విశేషమైన ప్రాధాన్యం ఇచ్చాడు. తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి పై పూర్తిస్థాయిలో నమ్మకం ఉంచాడు. అతడిని ఆల్ రౌండర్ గా బరిలోకి దింపుతున్నాడు.. న్యూజిలాండ్ సిరీస్ లో మెరుగ్గా ఆడని ఆటగాళ్లకు కూడా అవకాశాలు ఇచ్చాడు గౌతమ్. కానీ ఈసారి ఆ విధానాన్ని కొనసాగించడం లేదు. కచ్చితంగా ప్రదర్శన చూపిన ఆటగాళ్లకు మాత్రమే అవకాశాలు ఇస్తున్నాడని తెలుస్తోంది. ఒకప్పుడు రవి శాస్త్రి కూడా ఇదే విధానాన్ని అనుసరించాడు. అందువల్లే భారత జట్టు విదేశీ గడ్డపై ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. రవి శాస్త్రి కోచ్ గా ఉన్నప్పుడు విరాట్ కోహ్లీ కెప్టెన్ గా ఉన్నాడు. అప్పుడు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లపై టెస్ట్ సిరీస్ గెలిచింది. రాహుల్ ద్రావిడ్ కోచ్ గా ఉన్నప్పుడు కూడా భారత జట్టు ఆస్ట్రేలియాపై మరోసారి గెలుపు సొంతం చేసుకుంది. అయితే ఇదే వారసత్వాన్ని కొనసాగించేందుకు గౌతమ్ గంభీర్ జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఇక ఈ సిరీస్ తో పాటు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టి20 ప్రపంచ కప్ 2026, వన్డే ప్రపంచ కప్ 2027 వంటి మెగాటోర్నీలు ఉన్నాయి.

## పెర్త్ వేదికగా టెస్టు సమరం..

**సెంచరీ వీరుడు.. వికెట్ల ధీరుడు ఎవరంటే..?**



ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించాలనుకుంటున్న భారత జట్టుకు తొలి సవాల్ ఎదురుకానుంది. ఆతిథ్య దేశపు గడ్డమీద బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీ సమరానికి పెర్త్ స్టేడియం వేదికగా శుక్రవారం తెర లేవనుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉన్న ఇరుజట్లకు ఈ సిరీస్ చాలా కీలకం. అందుకని గెలుపే లక్ష్యంగా భారత్, ఆసీస్‌లు తలపడడం ఖాయం. కానీ, పెర్త్ అంటేనే భారత జట్టుకు అచ్చిరాని మైదానం. మర్చిపోలేని పీడకలల్ని మిగిల్చిన పెర్త్‌లో విజయం కోసం టీమిండియా నిరీక్షిస్తోంది.స్టైన్ రోహిత్ శర్మ లేకుండానే ఆడుతున్న భారత్.. ఆసీస్ పేస్ దళాన్ని ఎదుర్కొని చరిత్ర సృష్టిస్తుందా? అనేది చూడాలి. ఇక పెర్త్ స్టేడియంలో ఆధిపత్యం చలాయిస్తున్న కంగారూ జట్టు మరో విజయంపై దీమాతో ఉంది. అసలు ఈ స్టేడియంలో గత రికార్డులు ఏం చెబుతున్నాయంటే..?స్వదేశంలో ప్రతి జట్టుకు ఓ మైదానం బాగా కలిసొస్తుంది. అక్కడ తిరుగులేని ప్రదర్శనతో ప్రత్యర్థిని మానసికంగా దెబ్బకొడుతాయి ఆతిథ్య జట్లు. ఆస్ట్రేలియా విషయానికొస్తే పెర్త్ కూడా అలాంటిదే. ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు ఆడిన టీమిండియాను మూడుసార్లు ఓటమే పలకరించింది. 2008లో 'మంకీగేట్ స్కాండల్' అనంతరం జరిగిన ఆ టెస్టులో భారత జట్టు 72 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తుగా ఓడించింది. అయితే.. కొత్తగా నిర్మించిన పెర్త్ ఆప్టస్ స్టేడియంలో మాత్రం గెలుపు సంతకం చేయలేకపోయింది.

## 'రికార్డు బ్రేకర్'కు తొలి పరీక్ష.. ఆసీస్ పేసర్లను హడలెత్తిస్తాడా..?





బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీ సమరానికి తెర లేవనుంది. పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియాల మధ్య తొలి టెస్టు పోరు మొదలు కానుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో ఉన్న ఇరుజట్లకు ఈ ట్రోఫీ చాలా కీలకం. అందుకని 'నువ్వా నేనా' అన్నట్టు తలపడేందుకు భారత, ఆసీస్ క్రికెటర్లు సిద్ధమవుతున్నారు. అయితే.. ఇటు టీమిండియా అటు కంగారూ ఆటగాళ్ల దృష్టంతా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మీదే ఉంది.వెస్టిండీస్‌పై, ఆపై ఇంగ్లండ్ మీద సెంచరీలతో కదం తొక్కిన ఈ చిచ్చరపిడుగు ఆస్ట్రేలియాలో ఆడడం ఇదే మొదటిసారి. దాంతో, ఈ యువకెరటం ఆసీస్ పేస్ దళాన్ని ఎలా ఎదుర్కొంటాడు? అని అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ ప్రదర్శనతో జట్టులోకి వచ్చిన యశస్వీ భారత జట్టు ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు. దూకుడైన ఆటకే కాదు చెక్కుచెదరని ఏకాగ్రతకు కేరాఫ్ అయిన యశస్వీ కెరీర్‌లో అసలైన పరీక్ష ఎదుర్కోబోతున్నాడు. పేస్, బౌన్స్‌కు స్వర్గధామమైన ఆస్ట్రేలియా గడ్డ మీద తొలి సవాల్‌కు కాచుకుని ఉన్న ఈ టీనేజర్ పరగుల వరద పారించడం ఖాయమంటున్నారు మాజీ ఆటగాళ్లు. ఎందుకంటే.. నిరుడు విండీస్ గడ్డపై టెస్టుల్లో అరంగేట్రం చేసిన యశస్వీ.. సూపర్ సెంచరీతో మెరిశాడు. అంతేనా.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో రెచ్చిపోయిన యశస్వీ ఏకంగా డబుల్ సెంచరీతో దడ పుట్టించాడు.

# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణంలో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.






# ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు

హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్స్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది 'ది లయన్ కింగ్'. ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్‌గా వస్తోంది 'ముఫాసా: ది లయన్ కింగ్'. ఇక ఈ మూవీ తెలుగు వర్షెన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఓవర్ అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మహేశ్ తాజాగా ఎక్స్‌లో 'హకునా.. మటాటా' అంటూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మరో నెల రోజుల్లో ఈ మూవీ రిలీజ్ కాబోతోందని.. ముఫాసాను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రాసుకొచ్చారు. ఈ మేరకు ట్రైలర్‌ను ఈ ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం మహేశ్ ట్వీట్ వైరల్‌గా మారింది.



# చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాన ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన మీనాక్షి చౌదరి

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ లీడింగ్‌లో కొనసాగుతోంది మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్ కొట్టింది. ఈ భామ అక్కినేని సుశాంత్‌ను పెళ్లి చేసుకోబోతుందని ఇండస్ట్రీ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చేసింది. మెకానిక్ రాకీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా ఈ విషయమై మాట్లాడుతూ.. తాను కూడా ఈ పుకార్లను విన్నానని చెప్పింది. వెడ్డింగ్ అంటూ వస్తోన్న వార్తలను కొట్టిపారేస్తూ.. తాను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నానని స్పష్టం చేసింది. అంతేకాదు సలార్ 2లో తాను భాగస్వామ్యం అవుతున్నట్టు వస్తున్న వార్తల్లో కూడా నిజం లేదని చెప్పింది. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఏదైనా ముఖ్యమైన విషయముంటే అందరితో షేర్ చేసుకుంటానంది. మీనాక్షి చౌదరి ఇటీవలే మట్కాతో ప్రేక్షకుల ముందుకు రాగా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ భామ మరోవైపు వెంకటేశ్–అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.





# హాట్ టాపిక్‌గా తమన్నా వెడ్డింగ్.. అప్పుడే ఇంటి వేటలో మిల్కీ బ్యూటీ..!

సినీ ఇండస్ట్రీలో సెలబ్రిటీల వెడ్డింగ్ వార్తలు కొత్తేమి కాదు. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌తోపాటు వివిధ సినీ పరిశ్రమలలో తరచూ ఎవరో ఒక హీరోహీరోయిన్‌కు సంబంధించి వెడ్డింగ్ బెల్స్ వార్తలు హల్ చల్ చేస్తూనే ఉంటాయి. తాజాగా మిల్కీ బ్యూటీ తమన్నా కు సంబంధించిన వెడ్డింగ్ న్యూస్ ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. ఈ భామ కోస్టార్ విజయ్ వర్మ తో రిలేషన్‌షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని కెమెరాల ముందు ప్రత్యక్షమవుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారు. తాజాగా ఈ ఇద్దరు పెళ్లి పీటలెక్కేందుకు రెడీ అవుతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తమన్నా–విజయ్ 2025లో వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టబోతున్నారని.. ఈ నేపథ్యంలో వెడ్డింగ్ తర్వాత ఉండేందుకు ఖరీదైన అపార్ట్‌మెంట్‌ను కొనే పనిలో ఉన్నారని బీటౌన్ సర్కిల్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఈ వార్తలపై తమన్నా నుంచి కానీ, విజయ్ వర్మ నుంచి కానీ ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. తమన్నా ప్రస్తుతం తెలుగులో ఓదెల 2 చిత్రంలో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. మరోవైపు హిందీలో నటిస్తోంది. విజయ్ వర్మ సూర్య 43లో కీలక పాత్రలో నటిస్తున్నాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492